# అలక

సీరియస్‌నెస్‌ను ముఖమంతా నింపుకున్న అతన్ని ఎలాగైనా మరలా తనవైపు త్రిప్పుకోవాలని.. ఆమె చేయని ప్రయత్నమంటూ లేదు.

## ఎమ్. వి. జె. భువనేశ్వరరావు

''ఏమండోయ్.. శ్రీవారు.. ఒక చిన్నమాట..''

''.....''

''నువ్వంటే నాకెంతో యిష్టం.''

''చిటపట చినుకులు పడుతూ వుంటే..చెలికాడే సరసన ఉంటే..''

''....''

సమస్య పరిష్కారమే కాలేదు. మూడ్రోజుల నుండి ప్రసాద్‌ను అదే పనిగా బ్రతిమలాడుతున్నా. మొగుడ్ని కవ్వించే మెలోడియస్ సాంగ్స్‌ను ఒక్కొక్కటిగా పాడుతున్నా. అతనిలో కనీసం చలనం లేదు. ఆమె వైపు కనీసం కన్నెత్తి చూడటం లేదు.

ఈసారి బాణీ మార్చింది..విజయ!

మాటలతోనూ, పాటలతోనూ అతన్ని దారికి తేలేమని నిర్ణయించుకుని, 'విజయ్‌పథ్' సినిమాలోని టాబూలా టైట్ ఫిట్ డ్రస్ వేసుకుంది. అంతటితో ఊరుకోకుండా అమాంతం అతన్ని వెనకమాటుగా వాటేసుకుంది. ఏదో మెత్తగా అతని వీపులో సూటిగా గుచ్చుకున్నా సరే..అతనిలో నో ఛేంజ్.

కంప్యూటర్ ముందు కూర్చొని మౌస్‌ను ఆపరేట్ చేస్తున్న ప్రసాద్‌ని యింకా యింకా చూడాలన్పిస్తోంది. ఉంగరాలు తిరిగిన నల్లని ఒత్తైన జుట్టు..మెడలో తళుకులీనుతూ వ్రేలాడుతున్న మందమైన స్ఫటికాలతో చేసిన గోల్డ్‌చైన్..లైట్ క్రీం కలర్‌లో ఉన్న టీషర్ట్..మోకాళ్ళ వరకూ ఉన్న వైట్ కలర్ షార్ట్..అలా చూస్తుంటే- అతని బుగ్గను గట్టిగా కొరికేయాలన్పిస్తోంది విజయకి.

నిన్నటివరకూ అలక పాన్పుపై నున్న ప్రసాద్- ఈరోజు ఉదయం నుండీ నిరాహారదీక్ష కూడా మొదలుపెట్టాడు. అతని కోసం తయారుచేసి పెడుతున్న రవ్వ యిడ్లీ, ఉల్లిపెసర, ఫ్రూట్ జ్యూస్..అన్నీ డైనింగ్ టేబుల్‌పై నిండుగా కన్పిస్తున్నాయ్ తప్పితే...అతను కనీసం ముట్టుకోవడం లేదు.

''మేం చేసిన వంటకాల్ని భోంచెయొచ్చు కానీ..మాతో మాట్లాడాలంటేనే ఎందుకింత బెట్టు చేస్తారో'' అని విజయ సరదాకోసం అన్న మాటకి ఆమె చేసిన పదార్థాలను కూడా 'టచ్' చేయటం మానేశాడు ప్రసాద్.


హోటల్ భోజనం అసలే అలవాటు లేదు. ఆకలి దమాయించేస్తోంది. అయినా ప్రసాద్ నిర్ణయంలో మార్పు లేశమాత్రం కూడా లేదు.

తన అమ్ములపొదిలోని ఆఖరి అస్త్రాన్ని ప్రసాద్‌పై ప్రయోగించాలనుకుంది విజయ.

కంప్యూటర్ రూంలోకి గబుక్కున ఎంటరై, చటుక్కున తలుపు వేసేసింది. అందమైన ఆ గదిలో నీలిరంగు తివాచీ పరచి ఉంది. అసలే ఎయిర్ కండిషన్డ్ రూమ్ కావటంతో మరింత హాయిగా ఉంది.

ఒక్కక్షణం..ఊహించని విజయ చర్యకి ఆశ్చర్యపోయాడు. ఏం చేస్తుందోనని ఉత్సుకత ప్రసాద్‌లోనూ చోటుచేసుకుంది. తల తిప్పి వెనక్కి చూశాడు.

తను వేసుకున్న టైట్ జీన్స్‌ను విప్పేసింది విజయ..అపూర్వమైన ఊరువుల తళతళ మెరుపులతో గదిలోని వెలుతురు మరింత కాంతివంతమైంది. విజయ తను వేసుకున్న టీ షర్ట్‌తోపాటు బ్రాసరీని కూడా తీసి ఆవల పడేసింది. అలా చూడగానే అతనిలో ఏదో తెలీని ప్రకంపనాలు. ఆమెని ఆ క్షణమే అల్లుకుపోవాలనే అభిలాష. మిక్కుటమైంది అతనిలో. అయినా తమాయించుకున్నాడు. తననుకున్నది జరిగే వరకూ ఆమెను ఎలాగైనా ఎంత



A

అడల్ట్స్ ఓన్లీ కథ!

కాలమైన దూరముంచాలనుకున్నాడు. మరలా కంప్యూటర్ వేపే దృష్టిని అతి కష్టంతో మరల్చుకున్నాడు. బలవంతంగా ఎంతగా అణచి ఉంచాలని ప్రయత్నిస్తున్నా కూడా అతనిలో కోరిక లావాలా ఉప్పొంగుతోంది. కళ్ళు కంప్యూటర్ వేపే చూస్తున్నా..మోనిటర్ పైన విజయ శరీర సౌందర్యమే ముగ్ధమనోహరంగా అగుపిస్తోంది.

అతనికి ఎడమ ప్రక్కగా వచ్చి..గులాబీ రంగులో నున్న అతని వెన్నకారే బుగ్గను జాంపండనుకొని కొరికినట్లుగా గట్టిగా పెదాలతో కాకుండా మునిపంటితో ముద్దాడింది. వెయ్యి వోల్టుల విద్యుత్తు ప్రవహించి శరీరంలో షార్ట్ సర్క్యూట్ ఏర్పడుతుందేమోనని అతనికి భయమేసింది. అంతలోనే తేరుకుని చేతులతో ఆమెను బలంగా నెట్టేశాడు. మెత్తని ఆమె శరీరం..సుతిమెత్తగా అతని చేతులకు తగిలింది. ఆ స్పర్శ అతనిలోని కోరికను మరింత ఉగ్రరూపం దాల్చేలా చేసింది.

ఆమె ఊరుకోలేదు.

అతని తలపై వెంట్రుకలను సుతారంగా తాకి వ్రేళ్ళను లోపలికి జొనిపింది. అంతటితో ఆగకుండా..తలను వెనక్కు వంచి నుదుటిపై తియ్యగా ముద్దాడింది. కోరిక అదుపు తప్పి..అలక వీడి..ఆమెను నిశ్శబ్ద యుద్ధానికి ఆహ్వానించాలన్పిస్తోంది అతనికి కూడా. అయినా మదిలో ఏ మూలనో యింకా ఆమెను దూరంగా ఉంచి ఆటపట్టించాలనే మధుర లాలస-మరోప్రక్క దేహమంతా రక్తం స్థానాన్ని ఆక్రమించి..వేడిగా ప్రవహిస్తున్న 'కోర్కె' లావా! మరీ ఎదురుగానే పాలకోవాలాంటి తియ్యని సౌందర్యం..పాలరాతి శిల్పమో..ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన అపూర్వ కళాఖండమో- ఏదో తెలీక సతమతమవుతున్న అతనికి ఏదో చెయ్యాలని..ఆమెను ఏదో చేసెయ్యాలని..అదీ వెనువెంటనే...ఒక్కక్షణంలో వెయ్యోవంతు కాలం కూడా ఆలస్యం కాకుండా.. ఆ కోరిక దావానలమై మనసంతా నిండిపోతోంది. అయినా నిగ్రహించుకుందామని ప్రయత్నం గట్టిగానే చేస్తున్నాడు ప్రసాద్.

ఆమె అతని నుదుటిపై పెట్టిన ముద్దు-అతన్నింతగా బాధిస్తుందని ఆమె ఊహించి ఉండదు. అందమైన అమ్మాయి..అపురూపమైన శరీర లావణ్యం..ఆ శరీరంపై నూలిపోగు కూడా లేకుండా అలాగే సరాసరి అతన్ని ఒడిసి పట్టుకుని ముద్దాడితే-జరగబోతున్న ప్రమాదాన్ని పసిగట్టే..మెల్లగా ఆమెను విడిపించుకుని, బయటపడాలని విశ్వప్రయత్నమే చేశాడు. కానీ ఆ మధురమైన కౌగిలిని చెలిలోగిలిని వదిలేయాలని..బలవంతంగా విడిపించుకొని పోవాలని అతని మనసుకి మాత్రం అన్పించలేదు. అందుకే ఆమెతో పోరాడే ప్రయత్నం చెయ్యకుండా..అలాగే ఉండిపోయాడు. అదే మరో సందర్భంలోనైతే అద్భుత సౌందర్యగనియైన ఆమె శరీరవీణని అతి నైపుణ్యంతోనూ నేర్పరితనంతోనూ అందంగా ఎన్నెన్నో స్వరాలను..మరెన్నో రాగాలను శ్రుతి చేసేవాడే.

'అలిగిన వేళనే చూడాలి..గోకుల కృష్ణుని అందాలు' అన్నట్లు అలకలో ప్రసాద్ వ్యవహరిస్తున్న విధానం, విజయకు లోలోపల ఆనందాన్ని, ఆటపట్టించాలనే కోరికను మిక్కుటపరుస్తున్నాయ్. అలక పాన్పు నెక్కేక, ఎదురుగా కవ్విస్తూ, రెచ్చగొడ్తూ సున్నితంగానే మనసులో సైతం మంటలు రాజేస్తూన్న భార్యను ఏమీ చెయ్యలేక-నిస్సహాయుడై వుండిపోతున్నందుకు తన మీద తనకే కోపం వస్తోంది. ఒకే ఒక్క విషయంలో ఆమె మీదున్న కోపం.. అతన్ని అన్ని విధాల 'బందీ'ని చేస్తోంది. సెన్సార్‌లా అడ్డుపడుతోంది. ఆత్మాభిమానంతో నిండిపోతున్న అతని హృదయం యింకా ఆ అందాలకి దూరంగానే జరుగుతోంది.

అయినా ఆమె ఊరుకోలేదు.

ఈసారి తన ప్లానును మార్చింది. అతను ధరించిన టీ షర్టును పట్టి లాగింది. నల్లనీ వెంట్రుకలు దట్టంగా అల్లుకున్న విశాలమైన అతని 'ఛాతీ' బహిర్గతమైంది ఆమె చర్యతో! ఈ చర్యకు అతడు విస్తుపోయాడు. ఎలా రియాక్టవ్వాలని అతడు ఆలోచించుకునే లోపలే ఆమె అనాచ్ఛాదితంగా ఉన్న కౌగిట్లో బంధించింది. సన్యాసం చేసినవాడై..ఆమెను ప్రతిఘటించటానికి కూడా అతడిలో శక్తిలేదు. మనసు ఆమెను మరింతగా మురిపించి, మెప్పించి..మైమరపించి..సమాగంలో స్వర్గసుఖాలకు దగ్గరగా చేర్చమని బలంగా కోరుతోంది. ఆమె అతని ఛాతీపైనున్న మెత్తని భాగాన్ని మునిపంటితో సుతిమెత్తగా కొరికి వదిలింది. ఎర్రగా కందిపోయినట్లయిన ఆ భాగాన్ని తడి చేయాలని నాలుకతో మెల్లిగా అద్దింది. అతనిలో గోదావరిలా ప్రవహిస్తున్న కోరిక..వరదగోదావరిలా పెల్లుబికింది.

ఆమె ముందు అలకలు..ఆవేశాలు..కావేశాలు. అన్నీ, కోరిక తీరేకే అనుకున్నాడు మనసులో.

'భార్యతో పంతాలు..పట్టింపులు దేనికి..' అనుకొన్నాడు. ఆమె విసురుతున్న సవాళ్ళకి ధీటుగా జవాబివ్వాలనుకున్నాడు. వెంటనే కదనరంగానికి సిద్ధమయ్యాడు. ముద్దు..ముద్దు..ముద్దుపై ముద్దు.. ముద్దుల వర్షం కురిపిస్తూ అతడు. ముద్దయిపోతూ ఆమె! ఆకలి.. మోహం.. అన్నీ కలగలిసిపోయాయి.

మొదటి ఘట్టం ఆమెది.

రెండవ ఘట్టం పూర్తిగా అతనిది.

క్షణాలు నిముషాలు దొర్లిపోతున్నాయ్. వారిలో అలసట లేదు. ఆకలి లేదు. అనాసక్తత లేదు. ఇంకా ఇంకా కోరిక ఉద్భవిస్తోందే కానీ..సమసిపోవటం లేదు. అగ్నికి ఆజ్యం తోడయినట్లు..అతను

## రాణీ ఆనందం

'భల్లే భల్లే' చిత్రం ఇచ్చిన స్ఫూర్తితో దూసుకుపోతోంది రాణీముఖర్జీ. నటనలో ఇమిడిపోయే రాణీ ఈ చిత్రంలో బాగా నటించిందంటూ అందరూ ప్రశంసల్లో ముంచేస్తూంటే ఏంచేయాలో తెలియడంలేదంటోంది రాణీ. అటు రాణీ అభిమానులు, ఇటు షారూఖ్ అభిమానులు ఈ చిత్రాన్ని బాక్సాఫీస్ హిట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. మంచి కథనానికి తోడు శ్రావ్యమైన సంగీతం ఈ చిత్రాన్ని హిట్ చేయడంతో మళ్లీ ఇద్దరూ కలిసి నటించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు.



ఆమెకు తోడయ్యాడు.

ఆకలి..ఒకసారిది కాదు. ఒక రోజుది కాదు. ఏకంగా మూడు రోజులది. ఎన్ని గంటలు గడవాలో అది పూర్తిగా తింటానికి.

సాయంత్రమయ్యింది. చీకట్లు మెలమెల్లగా కమ్ముకుంటున్నాయి. వాతావరణమూ మారింది. వర్షపు జల్లులు కూడా మొదలయ్యాయి. చల్లని గాలులు..బెడ్‌రూమ్‌గా మారిపోయిన కంప్యూటర్ రూమ్ నుండి బయటకే రాలేదు వాళ్ళు).

కోర్కె సెగ చల్లారేక., అతడిలో మరలా అలక మొదలయ్యింది.

మెల్లగా ఆమెను తప్పించుకొని ఆమె నుంచి విడిపించుకుని బాత్రూం వైపు నడిచాడు.

ఆమెకి బాగా కోపం వచ్చింది.

''అవసరం తీర్చుకోవటానికి..మేం తయారుచేసిన వంటకాలు తినటానికి అలకలు అడ్డం రావు. పెళ్ళాంతో మాట్లాడాలన్నా సరదాగా ఉండాలంటే మాత్రం అలకలులోకి దిగిపోతారు''

ప్రసాద్‌ను గట్టిగా తిట్టాలన్పించింది విజయకు.

అతడ్ని ఎలాగైనా అలిగినప్పుడు కమిట్ చేయించి, అతడి నుండి అలకను దూరం చేద్దామని ఎంతో తపన పడితే..అవసరం తీర్చుకునే వరకూ..బాగానే ఉండి, చివరగా మరలా అలకలోకే అతడు వెళ్ళిపోవడాన్ని ఆమె జీర్ణించుకోలేకపోతోంది.

అతనికి ఎలాగైనా సరైన ట్రీట్‌మెంట్ యివ్వాలనుకుంది..

ఈసారి చల్లని గాలులు..చక్కని వాతావరణం కూడా వాళ్ళిద్దర్నీ కలుపలేకపోయాయి.

వేరు వేరు బెడ్‌లపై కాదు వేరు వేరు రూమ్స్‌లోనే నిద్రపోయారిద్దరూ రాత్రంతా!

తెల్లవారగానే షూట్‌కేస్‌లో చీరలన్నీ సర్దుకొని పుట్టింటికి బయలుదేరింది విజయ.

తనని భయపెట్టటానికి బట్టలు సర్దుకుంటుందేమో అనుకున్నాడు, నిజంగానే ఆమె బయలుదేరుతూంటే· ఆశ్చర్యపోయాడు. కనీసం 'వెళ్ళొస్తానని' చెప్పాలని కూడా విజయకి అన్పించలేదు. మౌనంగా షూట్‌కేస్‌ను తీసుకొని బయటకు నడిచింది. ప్రసాద్ ఏం మాట్లాడలేదు.

ఆమె వెళుతోంటే తనలో తానే నవ్వుకున్నాడు.

అలా వెళ్ళిన విజయ- రుసరుసలాడుతూ మళ్ళీ వెనక్కి వచ్చింది. ఇంట్లోకి వెళ్ళి గదులన్నీ వెతుకుతోంది. వెతికి..వెతికి అలిసి సొలసి..సోఫాలో కూలబడింది. దూరంగా ప్రసాద్ పాడుతోన్న పాట విన్పిస్తోంది..''రాదే చెలీ..నమ్మరాదే చెలీ.''

విజయకి ఒళ్ళంతా కంపరం పుడుతోంది ప్రసాద్‌ను చూస్తూంటే!

చేతిలోని తాళాలగుత్తిని గిరగిరా త్రిప్పుతూ దగ్గరకి వచ్చాడు ప్రసాద్! ఇంటి బయట గేటును ముందే లాక్ చేసి కీస్‌ను తన దగ్గరే ఉంచుకొన్నాడు. బయటకు వెళ్ళే మార్గంలేక తిరిగి వెనక్కి వచ్చేసింది విజయ. అతని చేతిలోని తాళాల్ని చూడగానే..''మర్యాదగా తాళాలు యివ్వండి'' గట్టిగా అరిచింది విజయ.

అతడు విన్పించుకోలేదు, ఆమె సూట్‌కేస్‌తో సహా మేడపైనున్న బెడ్‌రూం వైపు నడుస్తున్నాడు.

అతడి వద్ద నుండి తాళాల్ని లాక్కోవాలని అతని వెనక పరుగెత్తింది. అతడు ఆమెకు దొరక్కూడదని వేగంగా పరుగెత్తాడు. ఆమెను తప్పించుకోవాలని ఇంటి నుండి పెరడులోకి పరుగెత్తాడు.

''ఏంట్రా ప్రసాద్. ఎన్నిసార్లు పిలవాలి'' గేటు బయట నుండి అరుస్తున్నాడు యశ్వంత్!

ఒక్కసారిగా ఆగిపోయారిద్దరూ ఆ పిలుపుతో. విజయ వెనక్కి వెళ్ళిపోయింది.

''హాయ్..యశ్వంత్..సారీరా..విన్పించలేదు.'' అని గేటు తెరచి..లోనికి ఆహ్వానించాడు ప్రసాద్.

స్టేట్స్‌లో ఉంటున్న యశ్వంత్ నాలుగు సంవత్సరాల తర్వాత యిదే రావటం ఇండియాకి.

చాలా కబుర్లు విశేషాలు చెప్పుకున్నాక ''మీ శ్రీమతిని చూపించవా?'' అడిగాడు యశ్వంత్, ప్రసాద్‌ని.

ఒక్కసారిగా ప్రసాద్ ముఖం పాలిపోయింది. ఎవరైనా ఫ్రెండ్స్, రెలెటివ్స్ ఇంటికి వస్తే సాదరంగా ఆహ్వానించి అతిథి మర్యాదలు చేసే విజయ- తన స్నేహితుడు వచ్చి రెండు గంటలైనా కనీసం 'టీ' కూడా ఆఫర్ చెయ్యలేదు. ప్రసాద్‌లో గుబులు మొదలైంది. అయినా అది బయటకు కన్పడనీయకుండా ''వైనాట్..యిప్పుడే..ఇంట్రడ్యూస్ చేస్తాను'' అని చెప్పి...

''విజ్జీ..విజ్జీ'' ప్రేమగా పిలిచాడు ప్రసాద్ విజయని. ఆమె నుండి ఎటువంటి రెస్పాన్సూ లేదు.

అతనిలో ఆందోళన మొదలైంది. అమెరికా నుండి తన 'డియరెస్ట్ ఫ్రెండ్' వస్తే..కనీసం ఏమీ యివ్వకపోయినా పలకరించకపోతే ఏం బావుంటుంది?

లోపలికి నడిచాడు.

గదులన్నీ వెతికాడు. ఆమె కన్పించలేదు. మేడపైకి వెళ్ళాడు. బెడ్‌రూంలో కూర్చుని

## ఐస్ బాధ

**సినిమాలో నటించి రెమ్యూనరేషన్ తీసుకోవడం, హిట్ అయితే ఆ సినిమా తాలూకు విజయయాత్రల్లో పాల్గొనడం, ఫట్ అయితే కొన్నాళ్ళపాటు తెరవెనుక్కి వెళ్ళిపోవడం తారలకి మామూలే. ఇదిలా ఉంటే తాము నటించిన సినిమాలు ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో అవార్డులు గెల్చుకుంటే వారు పొందే ఆనందమే వైరైటీగా ఉంటుంది. రితూపర్ణ్‌ఘోష్ రూపొందిస్తున్న 'చోకర్ బాలీ'చిత్రం అవార్డుకి ఎంపికవుతుందని భావించిన ఐశ్వర్యారాయ్‌కి నిరాశ ఎదురైంది. జాతీయ అవార్డుల కమిటీ ఈ చిత్రాన్ని ఎంపికచేయకపోవడంతో ఐశ్వర్యారాయ్ కొంచెం అప్‌సెట్ అయింది. రాజ్‌కుమార్ సంతోషి కొత్త చిత్రం 'ఖాకీ' షూటింగ్‌లో బిజీగా ఉన్న ఐస్ చోకర్‌బాలీ చిత్రానికి సంబంధించిన డబ్బింగ్ పనుల్లో సరిగా పాల్గొనలేకపోయింది. ఈ సినిమా చాలా బాగుందంటున్న ఐశ్వర్యపై ఈ చిత్ర ప్రభావం ఇంకొంత కాలం ఉంటుందంటున్నారు.**



టీవీ చూస్తోంది హాయిగా.

ప్రసాద్‌కి బాగా కోపం వచ్చింది. కానీ ఆ క్షణంలో ఆమె అవసరం అతనికి చాలా ఉంది. నెమ్మదిగా ఆమె పక్కకి వెళ్ళాడు. ఆమె వెంటనే దిగ్గున లేచి..విసవిసా బయటకు నడిచింది. ఆమె వెనకపడ్డాడు. ''సారీ..విజ్జీ..'' బతిమలాడాడు.

''మూడ్రోజుల వరకూ నేను మాట్లాడేది లేదు మీతో'' విజయ సత్యభామే అయ్యింది. అతనికి మరో మార్గమేదీ కన్పించలేదు. అయాచితంగా వచ్చిన అవకాశాన్ని వదలకూడదనుకుందామె.

''నన్ను క్షమించు విజయ. నేను అలిగి నిన్ను బాధ పెట్టాను. ఈ ఒక్కసారికి నన్ను క్షమించు'' కాళ్ళావేళ్ళా పడ్డాడు ప్రసాద్.

''ఈ అవసరం కూడా తీరేక..మరలా అలక మొదలుపెడతారా?'' మరింత గట్టిగా కోపంగా నిలదీసింది.

''లేదు..లేదు..యింకెప్పుడూ అలా చేయను. నన్ను వాడి దగ్గర ఫూల్‌ని చెయ్యకు. మరలా ఎప్పుడో గాని వాడు ఇండియా రాడు'' ఆమె చేతులు పట్టుకున్నాడు. చేతుల్ని విసిరి కొట్టింది విసుగ్గా.

''ముందు మీరెందుకు అలిగారో తేల్చండి. అప్పటిదాకా నేను వచ్చేది లేదు'' ఒక్క మెట్టు కూడా దిగటానికి ఆమెకు యిష్టంలేదు.

''తర్వాత అన్నీ కూల్‌గా మాట్లాడుకుందాం..యిప్పుడు రా విజ్జీ..ప్లీజ్'' మరలా ప్రాధేయపడ్డాడు. అతని స్థితి చూసి విజయకి నవ్వాగలేదు. అయినా తమాయించుకొని..

''సరే..అన్నీ మాట్లాడుకుందాం. ఆ వ్యవహారంలో కూడా నాది తప్పుందంటే మాత్రం నేను క్షమించను'' వార్నింగ్ యిచ్చినంత పని చేసింది విజయ.

''నాది తప్పుంటే ఏ శిక్షకైనా రెడీ'' అంగీకరించాడు ప్రసాద్.

వెంటనే ఆ ఎగ్రిమెంట్‌తో బయటకు వచ్చారిద్దరూ. ఫ్రిజ్‌లో ఉంచిన హనీడ్యూ స్వీట్, వాటర్ మిలాన్ జ్యూస్‌తో యశ్వంత్ వద్దకు వచ్చి..అభిమానంగా పలకరించింది. తన వాక్చాతుర్యంతో అతన్ని ముగ్ధుడ్ని చేసి..మనసారా 'లంచ్' చేసి వెళ్ళమని కోరింది. ఆమె మర్యాదకు ఉబ్బితబ్బిబ్బయ్యాడు. ఆమె ఆంధ్రాభోజనం చక్కగా తయారుచేసి పెట్టినందుకు అభినందించాడు యశ్వంత్. అంత చక్కని వంటకాల్ని ముందెన్నడూ తినలేదని చెప్పి..సంతోషాన్ని తెలియజెప్పాడు. సాయంత్రమవగానే యశ్వంత్ తిరుగు ప్రయాణమయ్యాడు. అతనికి వీడ్కోలు చెప్పి, ప్రసాద్, విజయ..యిద్దరూ గదిలోకి వచ్చారు.


''థాంక్యూ విజయ'' చెప్పాడు ప్రసాద్ సంతోషంగా.

''మీరు థాంక్స్ చెప్పినంత మాత్రాన మన మధ్యనున్న సమస్య పరిష్కారమైపోలేదు. ఆ విషయం తేలేదాకా నేను మీతో మాట్లాడేది లేదు'' భీష్మించుకుకూర్చుంది విజయ. యిక లాభం లేదని తన బాధనంతా వెళ్ళగక్కాడు ప్రసాద్.

సరిగ్గా నాల్గురోజుల క్రితం...

సాయంత్రం ఏడు గంటలకు ప్రసాద్ నుండి ఇంటికి ఫోన్ వచ్చింది.'తను ఆఫీస్‌లో లేటయ్యాను యిక బయలుదేరబోతున్నానని విజయకి చెప్పాలని అతడు ఫోన్ చేశాడు. ఫోన్ ఎంగేజ్‌లో ఉంది. అప్పటికే అతడు ఆరు గంటల నుండి ఫోన్‌లో ట్రై చేస్తే..ఫోన్ కంటిన్యూగా ఎంగేజ్‌లో ఉంది. ఆ విషయం చెప్పటానికి కుదరక..డైరెక్ట్‌గా ఇంటికే వచ్చేశాడు. ఫోన్‌లో యింకా మాట్లాడుతూనే ఉంది విజయ. ప్రసాద్ రాగానే..''బావగారూ..అతనొచ్చారు..ఆ విషయం చెప్పకండి..మామూలుగానే మాట్లాడండి'' అని చెప్పి..ప్రసాద్‌కి ఫోన్ అందించింది విజయ. విజయ బావ 'మన్మధ్' అంటే ప్రసాద్‌కు ముందు నుండి కొంచెం జెలసీ. ఎందుకంటే అతడు బాగా డబ్బున్న వ్యక్తి. దాంతోపాటు అందంగా, తనకంటే పొడుగ్గా ఉంటాడు. ఏదో అయిష్టంగానే ప్రసాద్ అతడితో మాట్లాడాడు. 'మన్మధ్'తో అంతసేపు విజయ ఫోన్‌లో మాట్లాడటమే అతడు తట్టుకోలేకపోతున్నాడు. విజయ మీద చాలా కోపం వచ్చింది. అయినా బయటపడకుండా జాగ్రత్తపడ్డాడు. విజయతో రాత్రి భోజనానికి కూర్చున్నాడు. విజయ చేతి వంట చాలా రుచికరంగా ఉంటుంది. కానీ ఆ రోజు ఆమె తయారుచేసిన క్యారట్ ఫ్రై..అతనికేమాత్రం నచ్చలేదు. 'గోరుచుట్టు మీద రోకటి పోటులా' ''సారీ ప్రసాద్..బావగారితో ఫోన్‌లో మాట్లాడినప్పుడు స్టవ్ మీదున్న క్యారట్ కాస్త ఎక్కువగా ఫ్రై అయిపోయింది'' క్షమించమని ప్లీజింగ్‌గా అడిగింది విజయ.

దాంతో ప్రసాద్ మనసులో విద్వేషం రగిలింది. అదే అలకగా రూపుదిద్దుకుంది. ప్రసాద్ తన బాధనంతా..ఫ్రాంక్‌గా చెప్పేశాడు విజయకి!




విజయకు నవ్వాగలేదు. ప్రసాద్‌ను చూసి జాలేసిందామెకు.

''ఎంత అపార్థం చేసుకున్నారండి మీరు. ఆరోజు బావగారితో మాట్లాడింది ఎందుకో తెలిస్తే..మీరు చాలా చాలా బాధపడతారు'' చెప్పింది విజయ.

ఈసారి ఆశ్చర్యపోవటం ప్రసాద్ వంతయింది. ఆమె ఏం చెప్పబోతోందోనని అయోమయంగా చూడసాగాడు. విషయమింక దాచటం మంచిది కాదని. అంతదాకా ఆగితే ప్రసాద్ యింకా బాధపడేట్టున్నాడని..విషయమేంటో చెప్పేద్దామని..సిద్ధమైంది విజయ.

''సారీ ఫర్ డిస్ట్రబెన్స్..'' అంటూ అప్పుడే లోనికి ఎంటరయ్యాడు మన్మధ్, తన శ్రీమతి సుచిత్రతో.

వారిని చూడగానే..షాకయ్యాడు ప్రసాద్.

''కంగ్రాచ్యులేషన్స్ ప్రసాద్. ఆల్సో..మెనీ మెనీ హాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే..ఎడ్వాన్స్‌గానే..రేపు చెప్పాల్సిన గ్రీటింగ్స్ యిప్పుడే చెప్పేస్తున్నాం'' ఒకేసారి అభినందించారు మన్మధ్ మరియు సుచిత్ర-ప్రసాద్‌ని.

''థాంక్యూ. బర్త్‌డే గ్రీటింగ్స్ చెప్పారు. బాగుంది. కంగ్రాచ్యులేషన్స్ ఎందుకు మరి చెప్తున్నారు?'' ఆసక్తిగా అడిగాడు ప్రసాద్.

''నీ శ్రీమతే నీకు చెప్తుంది'' అని తన జేబులో నుండి కీస్ అందించాడు మన్మధ్ విజయకి.

''ఇవేంటో తెలుసాండీ...మీరిష్టపడే స్పెషల్ బైక్ తాళాలు. మా పేరెంట్స్ ప్రతీసారి నాకు యిచ్చే మనీ దాచి కూడబెట్టిన డబ్బుతో..ఈ బైక్ కొన్నాను.

ఈ మోడల్ కలర్ అన్నీ నేను సెలెక్ట్ చేసి చెప్పగానే..బావగారే వెళ్ళి..షోరూంలో బుక్ చేసి, దాన్ని లైఫ్‌టాక్స్..ఇన్సూరెన్స్ అన్నీ పే చేసి మీ లక్కీ నెంబర్ ఫైవ్ వచ్చేలా వెహికల్ నెంబర్ సెలెక్ట్ చేసి..అన్ని పనులూ స్వయంగా చేయించారు.

ఈ విషయమై నేను ఫోన్‌లో ఆరోజు బావగారితో మాట్లాడుతున్నాను కూడా. ఇదే నేను రేపటి మీ బర్త్‌డేకి యిచ్చే గిఫ్ట్'' చెప్పింది విజయ..సస్పెన్స్‌ను విప్పేస్తూ.

ప్రసాద్ కంట్లోనుండి ఆనందభాష్పాలు జలజలరాలాయి. తను అనుమానించింది విజయని కాదు తన స్వంత హృదయాన్ని. స్వయంగా తన ప్రాణాన్ని..

మనసంతా నిండిన పశ్చాత్తాపంతో కళ్ళతోనే ఆమెను క్షమాపణలు వేడుకున్నాడు.

మనస్ఫూర్తిగా క్షమించింది అతన్ని విజయ కూడా. ఆ క్షణం ఉబ్బితబ్బిబ్బయ్యింది ఆనందంతో అభిమానంగా.

☆